విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 09 మార్చి 2025 | 8 పేజీలు

జిల్లాగా మార్కాపురం

- సీఎం నారాచంద్రబాబు హామీ
- గోదావరి,కృష్ణా అదనపు జలాలను వెలిగొండ ప్రాజెక్టుకు మళ్లిస్తా
- ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందే మీరే
- వెలిగొండ ప్రాజెక్టును శంకుస్థాపన చేసా.. పూర్తి చేసేది నేనే...
- సభ్యత్వ నమోదులో మార్కాపురం 174వ స్థానం
- ఎమ్మెల్యే పనితీరుపై అసంతృప్తి
- పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన బాబు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వెనుకబడిన పశ్చిమ ప్రాంతానికి మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చంద్రబాబు నాయుడు మార్కాపురంలో పర్యటించారు. మహిళలతో ముఖాముఖిగా మాట్లాడారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆర్థికంగా ఎదగాలని అందుకు సంబంధించి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పలు స్టాల్స్‌ను పరిశీలించి మహిళలను ప్రోత్సహించారు. మహిళలతో ముఖాముఖి అనంతరం చంద్రబాబు నాయుడు పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మరోసారి మార్కాపురం జిల్లా అంశాన్ని ప్రస్తావించారు. మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ గుర్తుందని, అయితే కొంత మిగతా 2 లో ...

ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి
నిధులు కేటాయించాలి

- విశ్వవిద్యాలయాల్లో కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ రద్దు చేయాలి
- పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77
- ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు: ఆంధ్రకేసరి యూనివర్సిటీకీ నిధులు కేటాయించి, అన్ని డిపార్ట్‌మెంట్‌లను ఏర్పాటు చేసిన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ డిమాండ్ చేశారు. ఒంగోలు మల్లయ్యలింగం భవన్‌లో ఎఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో ఏర్పాటుచేసిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నేటికీ నిర్మాణ పనులు పూర్తి కాలేదని, తక్షణమే వాటికీ నిధులు కేటాయించి యూనివర్సిటీ పూర్తిచేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని డిపార్ట్మెంట్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా పీజీ చదువుతున్న విద్యార్థులకు కామన్ పీజీ ఎంట్రెన్స్ ప్రవేశ పరీక్షను రద్దు చేసి ఏ యూనివర్సిటీకి సంబంధించిన ప్రవేశ పరీక్ష ఆ యూనివర్సిటీ నిర్వహించే విధంగా చూడాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పీజీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ తీసుకోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో కిటకిటలాడుతున్న విద్యార్థుల నుండి నేడు విద్యార్థులు లేక డిపార్టెంట్లు మూసివేసే ప్రసిద్ధికి తీసుకువచ్చింది అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంలో యువగలం పాదయాత్ర మిగతా 2 లో ...

మహిళా స్వావలంబనకు సీపీఐ సహకారం

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చీరాల మండలం వాడరేవు పంచాయితీ పరిధిలో ఉన్న చినబరపలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన చీరాల ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి మహిళల ఆరోగ్య సమస్యలు,వాటి పరిష్కార మార్గాలను వివరించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల వైద్య సేవలు అందిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి ఒక్క మహిళ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు.పిల్లల ప్రవర్తనను గమనిస్తూ గౌరవంతో శక్తి వంతులుగా ఉండాలని కోరారు. ప్రముఖ న్యాయవాది కరుణ మిగతా 2 లో ...

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : మహిళలు ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.రేపల్లె ఎంసీఏ హాల్‌లో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావంతోనే మహిళా సాధికారిక మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు.చంద్రబాబు డ్వాక్రా సంఘాలు స్థాపించి మహిళలు ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు.దీపం పథకం కింద 90 లక్షల మంది మహిళలకు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామ న్నారు.మహిళ రక్షణ కోసం శక్తి యాప్ తీసుకొచ్చామని మహిళలు రక్షణ కోసం పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ మహిళల కలలను సహకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలను తప్పక అమలు చేస్తామన్నారు.వచ్చే మే నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తామ న్నారు. 2025 - 26 మిగతా 2 లో ...

ఆంధ్ర కేసరి యూనివర్శిటికీ
నిధులు కేటాయించాలి

మొదటి పేజీ తరువాయి

చేస్తున్న సందర్భంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఇచ్చిన మాట మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ రద్దు చేస్తాం జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం వల్ల విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన విశ్వవిద్యాలయాలలో చేరలేక ఇక్కడ ఉన్న విద్యార్థులు వేరే జిల్లాలో సీటు వస్తే అక్కడకు పోలేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 77 తీసుకురావడం వల్ల కేవలం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ పథకం వర్తింపజేస్తుందని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఫీజు రీమార్స్మెంట్ పథకం వర్తింపదని గత ప్రభుత్వం తీసుకువస్తే మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 హామీని రద్దు చేస్తామని ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీను అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచిన ఇంతవరకు అమలు చేయలేదని మండిపడ్డారు. డిగ్రీ ఆన్లైన్ విద్యా విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్లో ప్రవేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ప్రవేశాల వల్ల విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన కళాశాలలో చేరలేక ఉన్నత విద్యాశాఖ వారు కేటాయించిన కళాశాలలో చేరాలని తెలియజేయడంతో విద్యార్థులకు ఇష్టం లేక కళాశాలకు వెళ్లలేక మానివేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కళాశాలలు విశ్వవిద్యాలయాలు విద్యార్థులు లేక భవిష్యత్తులో మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నత కొన్ని సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయకుండా ఈ ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలను గుర్తించి పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు, పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ రద్దు చేయాలని పేర్కొన్నారు. డిగ్రీ ఆన్లైన్ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవన్ కళ్యాణ్ రామాంజి, సురేంద్ర, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా స్వావలంబనకు సీపీఐ సహకారం

కుమారి మాట్లాడుతూ మహిళా దినోత్సవ ఆవిర్భావంపై, మహిళలపై జరుగుతున్న నేరాలకు చట్టం ద్వారా కల్పించబడిన రక్షణ గురించి వివరించారు. కుటుంబం విచ్ఛిన్నం కాకుండా తీసుకోవలసిన సర్దుబాటు చర్యలు తెలిపారు.మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ జెల్లి రత్నకుమారి మాట్లాడుతూ చిన్న పిల్లలు,మహిళలు వారి సమస్యల గురించి చెబుతుంటే శ్రద్ధగా వినాలన్నారు.వారి గౌరవం దెబ్బ తినకుండా సమస్యను అర్థం చేసుకుని పరిష్కరించాలన్నారు.ఏఐటియూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం కాపాడుకోవడంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు.మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తున్నారని ఆటో నుండి విమానం వరకు నడుపుతున్నారని,చంద్రమండలంలో జరిగిన పరిశోధనల్లో పాలు పంచుకుంటున్నారన్నారు.ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడుల స్ఫూర్తితో ఐకమత్యంగా ఉండి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని హక్కులకోసం చేసే పోరాటంలో మహిళా స్వావలంబనకు సహకారం అందిస్తూ సీపీఐ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ప్రయివేటీకరణ,పెట్టుబడిదారి వ్యవస్థలకు వ్యతిరేకంగా శ్రమ జీవుల కోసం స్త్రీ శక్తి చూపించాలన్నారు.బీసీ నాయకులు వెంకటేశ్వర్లు అంతర్జాతీయ మహిళా దినోత్సవం లింగ సమానత్వం కోసం పోరాడి సాధించుకున్న విజయం అన్నారు.ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి బాసి పైడయ్య మాట్లాడుతూ మహిళలు నిర్ణీత పనిగంటలు,సమాన వేతనం సాధించినట్లు తెలిపి శుభాకాంక్షలు చెప్పారు.అనంతరం కేకును కత్తిరించి వృద్ధ మహిళ లక్ష్మికి తినిపించారు.చిన్నపాప కావ్య రెండవ పుట్టిన రోజు వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో బత్తుల వీరమ్మ,శాంతి,తిరుపతమ్మ, బంగారమ్మ,జయ మణి,అధిక సంఖ్యలో మహిళలు,రాజ శేఖర్,అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లాగా మార్కాపురం

మొదటి పేజీ తరువాయి

సమయం పడుతుందని అయితే అప్పటి వరకు ఓపికగా ఉండాలన్నారు. ఈ ప్రాంతానికి జీవనాడి అయిన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును 28 సంవత్సరాల క్రితమే ప్రారంభించానని, ఆ ప్రాజెక్టును నేనే పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, త్రాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గోదావరి, క్రిష్ణా జలాలను ప్రాజెక్టుకు మళ్లించి ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాలకు కూడా నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలుగుదేశం ఏర్పాటై 43 సంవత్సరాలు పూర్తయిందని ఆ నాటి నుంచి నేటి వరకు పార్టీ కార్యకర్తలే పార్టీని భుజాన వేసుకొని మోశారని, ఆస్తులు పోగొట్టుకొని అక్రమ కేసులు పెట్టించుకొని ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న పార్టీ కోసం నిలబడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చూస్తానని కార్యకర్తలకు భరోసా కల్పించారు. 43 ఏళ్ల ఈ రాజకీయంలో అనేక పార్టీలు వచ్చాయని, ఏ రాజకీయ పార్టీ కూడా నిలదొక్కుకోలేకపోయిందని అన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉండి కేంద్ర ప్రభుత్వంతో భాగస్వామ్యమై కేంద్ర సహాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధివైపు మళ్లిస్తున్నానని తెలిపారు. గత వైసీపీ పాలనలో ఎన్నో ఇబ్బందులు పెట్టినా తట్టుకొని నిలబడ్డామని అన్నారు. 53 శాతం ఓట్లతో 93 శాతం సీట్లు గెలిచిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనదని, 2024లో జరిగిన ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. దీని వెనుక పార్టీ కార్యకర్తల కష్టం ఎంతో ఉందని తెలిపారు. గడిచిన తొమ్మిది నెలలుగా రాష్ట్రంలో బూతులు మాట్లాడటం మానేశారని, అసెంబ్లీ కూడా ప్రస్తుతం ప్రశాంతంగా ఉందని అన్నారు. ఎవరు తప్పు చేసినా ప్రజా కోర్టులో దోషులుగా నిలబడక తప్పదని హెచ్చరించారు. జనసేనతో, బీజేపీతో పొత్తు అందులో భాగమేనని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ వెంటిలేటర్‌పై ఉండే పరిస్థితి ఉందని, ఇప్పుడిప్పుడే వెంటిలేటర్‌పై నుంచి బయటకు తీసుకొస్తున్నామని అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో పది లక్షల కోట్లు అప్పు చేశారని, ఒక పక్క వడ్డీ కట్టాలి... అప్పులు కట్టాలి... సూపర్ సిక్స్ హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి 8 శాతం ఉంటే ఈ తొమ్మిది నెలల్లో

13.5 గ్రోత్ పెంచడం జరిగిందని అన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ గెలవాలని, అప్పుడే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చే టప్పుడు ఆచితూచి వ్యవహరించాం.. నాకు అత్యంత దగ్గరకు ఉండేవారికి కూడా సీట్లు ఇవ్వలేదని అన్నారు. 2019 ఎన్నికల్లో తన అతి విశ్వాసమే మనల్ని ఓడించిందని పశ్చాత్తప పడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో సమస్యలు చాలా ఉన్నాయి, ఆశలు కూడా ఆకాశంలో ఉన్నాయి.. కొన్ని నెలలుగా కష్టపడటం వలనే జీతాలు, పింఛన్లు సకాలంలో ఇవ్వగలుగుతున్నామని తెలిపారు. నాయకులు ఒక్కసారి గెలుస్తారు, ఒకసారి ఓడిపోతాం అంటే కుదరదు. ప్రతి ఎన్నికల్లో విజయం సాధించే విధంగా మన పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. .

ఎమ్మెల్యే పనితీరుపై అసంతృప్తి :-

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పనితీరుపట్ల చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ సభ్యత్వ నమోదులో మార్కాపురం నియోజకవర్గం బాగా వెనుకబడిందని అన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలకు గాను సభ్యత్వ నమోదులో మార్కాపురం 174వ స్థానంలో ఉందని అన్నారు. పార్టీకి సంబంధించి 8 కార్యక్రమాలు జరిగితే ఎమ్మెల్యే మూడు కార్యక్రమాల్లోనే పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఇతరత్రా ప్రజల్లోకి తీసుకెళ్లడంలోను కూటమి ప్రభుత్వం విధి విధానాలను ప్రజలకు వివరించడంలో ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. గెలుపోటములు సహజం అనుకోకూడదు. ఒకసారి గెలిస్తే ఓటమి లేకుండా ముందుకెళ్లే విధంగా మన పనితీరును ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పనితీరు మెరుగు పరుచుకోకపోతే పరిణామాలు మరోలా ఉంటాయని హెచ్చరించారు. వెంటనే ఎమ్మెల్యే జోక్యం చేసుకొని సార్ నాకు కాలు ఫ్యాక్చర్ అయ్యింది. దాని వలన కొంచెం తిరగలేకపోయిన మాట వాస్తవమే. మున్ముందు నా పనితీరును మరింత మెరుగుపరుచుకుంటానని తెలిపారు. అయిందేదో అయింది ఇకనుండైనా పనిలో వేగం పెంచుకోవాలని సూచించారు.

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం :-

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హెలిప్యాడ్ వద్ద అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా జిల్లా కలెక్టర్, డీజీపీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకగా అనంతరం స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం, దర్శి టీడీపీ ఇన్‌ఛార్జిలు ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మి మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని ఆప్యాయంగా పలకరించారు.

ఆకట్టుకున్న స్టాల్స్ ప్రదర్శన :-

మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి మార్కాపురం వచ్చిన సందర్భంగా డ్వాక్రా మహిళలు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. డ్వాక్రా మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన వంటకాలు వివిధ పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మహిళలందరినీ స్టాల్స్ ముందు మహిళలతో ప్రత్యేకంగా ఫోటో దిగారు. అక్కడే ఉన్న చిన్న పిల్లలను దగ్గరకు తీసుకొని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవాయిద్యాలు వాయిస్తున్న వారిని దగ్గరకు పిలిచి వారితో దిగిన ఫోటో అందరినీ ఆకట్టుకుంది.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మొదటి పేజీ తరువాయి

బడ్జెట్లో మహిళా సంక్షేమానికి రూ. 432 కోట్ల కేటాయించామని, దీపం-2 పథకం కింద 90 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు.మహిళల భద్రత గౌరవం సాధికారతకు కట్టుబడి ఉన్నామని మంత్రి అన్నారు.త్వరలో ఆర్టీసీలో మహిళలు ప్రయాణించేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. సృష్టికి మూలమైన త్రిమూర్తులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళా శక్తి అపారం సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే అద్భుతంగా రాణిస్తారు అన్నారు.పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు అన్ని విధాల అండగా ఉందన్నారు.టిడిపి ప్రభుత్వం మహిళల సంక్షేమం, భద్రత కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.మహిళలు మరిన్ని విజయాలతో స్ఫూర్తిగా నిలవాలని మంత్రి సత్య ప్రసాద్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసిన పలు స్టాల్స్‌ను మంత్రులు సందర్శించి మహిళలను అభినందించారు.ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సమాజానికి మహిళలు అపారమైన సేవలు అందించారని వారి ప్రతిరోజు గౌరవించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 592 స్వయం సహాయక సంఘాలకు 13.కోట్ల రూపాయల మెగా చెక్కును రాష్ట్ర మంత్రులు మహిళలకు పంపిణీ చేశారు.పీఎం ఈజీపి కార్యక్రమం కింద 75 స్వయం సహాయ సంఘాలకు ఒక కోటి 95 లక్షల రూపాయల చెక్కును మహిళలకు మంత్రులు అందజేశారు.రేపల్లె మెప్మా ద్వారా 169 సహాయ సంఘాలకు 13 కోట్ల 63 లక్షల రూపాయలు చెక్కును మంత్రులు అందజేశారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 33 మంది మహిళలను రాష్ట్ర మంత్రులు సన్మానించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు నిర్మించిన వ్యాసరచన డిబేట్ పెయింటింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు మంత్రులు సర్టిఫికెట్లు మెమెంటోలు అందజేశారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ,నెట్ కాఫ్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు,జిల్లా ఎస్పీ తుషార్ డూడి,జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,రేపల్లె ఆర్డిఓ ఎన్.రామలక్ష్మి, జిల్లా సమగ్ర శిక్ష అభివృద్ధి సంక్షేమశాఖ ప్రాజెక్ట్ అధికారి నాగిరెడ్డి,జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రాజ దేబోరో,డిఆర్డిఏ పిడి పద్మ,డిఎస్పి శ్రీనివాసరావు,ఎంపీడీవో శోభారాణి,తాసిల్దార్ శ్రీనివాసరావు,సిఐలు మల్లికార్జున రావు,సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహిళలు దేశ ప్రగతికి వెలుగులని, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంఈఓ జె సుబ్బారావు అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని ఆదర్శ పాఠశాలలో శనివారం 115వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అద్దంకి ప్రజా వైద్యశాల డాక్టర్ యలగాల యలగాలహనుమంతరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కే పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగింది. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం జాస్మిన్, మహిళా ఉపాధ్యాయురాలు అయిన ఏ అనురాధ, టి అశ్విని, ఎం శివ నాగేశ్వరి, కె ఏంజలీనా గ్రేస్, ఎం తులసి, బీరం శ్రీదేవి, ఎన్ సుజాత, శ్రీవిద్య లను పూలమాలలతో దుశాల్వాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాధు వెంకటేశ్వర్ రెడ్డి, జానకి రామయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సుబ్బారావు, జాషువా దానియేల్, యమలేశ్వరా చారి, చాంద్ బాషా, నరసింహారావు, ఎం హరిబాబు, నరసింహారెడ్డి, రామారావు, ఎలీషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో...

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన దోర్నాలలోని ప్రాథమిక వైద్యశాల యందు మహిళా డాక్టర్లను, మహిళ సిబ్బందిని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ వైద్యశాల ఇన్చార్జి సూపరింటెంట్ టి సంజయ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి నాయకుడు షేక్ మంజూర్ బాషా , మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల ముందు ఉండాలని, తెలియజేశారు. అనంతరం మహిళా ఉద్యోగులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణి, డాక్టర్ లావణ్య, డాక్టర్ మేర్సీ, మరియు డాక్టర్ ఎన్ కవిత మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, శాలు వలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆంజనేయులు ఆరోగ్య మిత్ర,సంగటి మణికుమార్, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎబీసీ హైస్కూల్లో....

విశాలాంధ్ర - తాళ్లూరు: మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. తాళ్లూరులో మండలంలో ఎబీసీ హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యా యులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహు మతులు అందించారు. విజేతలైన ఉపాధ్యాయులు సుజా తలకు, ఉదయలక్ష్మిలకు బహుమతులు అందించారు. తూర్పుగంగవరంలో పంచాయతీ కార్యాలయంలో సర్పంచి ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. నాయకులు గోపి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి చందన తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ విద్యాలయంలో....

విశాలాంధ్ర-పామూరు రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో శనివారం జన విజ్ఞానిక వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశమునకు షేక్ మదారమ్మ అధ్యక్షత ఊహించారు. ఈ సమావేశంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకురాలు సయ్యద్ రమిజ, దనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గౌతమి విద్యా సంస్థల్లో...

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలోని శ్రీ గౌతమీ విద్యాసంస్థల నందు ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొని గుంటక త్రిపురారెడ్డి, సవలం రవి బాబు మాట్లాడుతూ మహిళల యొక్క గొప్పతనాన్ని వివరించారు. శ్రీ గౌతమీ విద్యా సంస్థల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సింగరాయకొండలో....

విశాలాంధ్ర - సింగరాయకొండ : సాంత్వనా సేవ సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శనివారం సింగరాయకొండ మండల పరిధిలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వ హించడం జరిగింది. అనంతరం ఐసిడియస్ ఆధ్వర్యంలో ఆటలు పోటీలు కల్చర్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఓ కృష్ణారావు,సాంత్వనా సేవా సమితి డైరెక్టర్ జయకుమార్, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ సుధాకర్ రావు, సమైక్య అధ్యక్షురాలు రసూల్ బి, రాజారాం, ఐ సీ డి యస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలలో...

విశాలాంధ్ర-కురిచేడు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున పురస్కరించుకొని స్థానిక ఎంపియుపిఎస్ ఉర్దూ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఏపీపీఎఫ్ మండల శాఖ మండల శాఖ కౌన్సిలర్ వల్లెం సాతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దార్ల అశ్విని విచ్చేశారు అలాగే అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యదర్శి పడితే బాల నాయక షేక్ రహంతుల్లా మరియు సిహెచ్ శివ రామ కృష్ణ సీనియర్ ఉపాధ్యాయులు పచ్చ పూర్ణచంద్రరావు గోలి నాగేశ్వరరావు మహిళా ఉపాధ్యాయురాలు షేక్ నసీమా కె మహితేజ పి నరేంద్ర జి రామ సుబ్బారావు పి వెంకటేశ్వర్లు ఆసుల వెంకటస్వామి మరియు దాదాపు 30 మంది మహిళ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆటల పోటీలు విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.

చీమకుర్తిలో....

విశాలాంధ్ర- చీమకుర్తి: చీమకుర్తిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చీమకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిఐఎం సుకన్య మహిళా సాధికారత గురించి వివరించారు. ఇంకొక ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జవహర్ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలన్నీ రంగాల్లో కూడా ముందున్నారని, టెక్నాలజీ పరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మహిళల శక్తి లేనటువంటి రంగం ఏదైనా ఉందంటే ఏదీ లేకుండా పోయిందని అన్నారు. తదుపరి ఎం.సుకన్య ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వెల్లంపల్లి రంగారావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.జవహర్, ప్రముఖ పారిశ్రామిక చలవాది బదరీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరులో...

విశాలాంధ్ర-గిద్దలూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ . కాశి రెడ్డి నాయన ఆశ్రమం నందు మహిళా దినోత్సవం సందర్భంగా మంగళ లక్ష్మీ ప్రసన్నని అప్పిశెట్టి ఉదయ శంకర్ భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బివిస్ నారాయణరెడ్డి, పి హనుమంత్ రెడ్డి మరియు బిజెపి నాయకులు సంతోష్ సత్యం, నరసింహులు పాల్గొనడం జరిగింది. అప్పిశెట్టి ఉదయ శంకర్ మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు స్త్రీ లేకపోతే గమనం లేదు స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు కంటిపాపల కాపాడే స్త్రీ మూర్తికి భారతీయ జనతా పార్టీ తరపున అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జనసేన ఆధ్వర్యంలో....

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు లోని రవిప్రియ మాల్ లోని ఫంక్షన్ హాల్ లో మహిళా దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ వీర మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దామచర్ల నాగసత్యలత,ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ,ప్రకాశం జనసేన పార్టీ నాయకులు, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత ముఖ్య అతిథులుగా జరపడం జరిగింది,ఈ కార్యక్రమంలో పలు రంగాలకు చెందిన మహిళలను సత్కరించడం జరిగింది, వైద్యరంగం నుండి శైలజ స్కిన్ కేర్ ఎండి డాక్టర్ శైలజ, మెడికూర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ జ్యోత్స్న ,విద్యారంగం నుండి నారాయణ స్కూల్ కరస్పాండెంట్ మేడం కొల్ల సౌజన్య, న్యాయ విభాగం నుండి నల్లబోలు సుజాత, సేవా రంగం నుండి కోటేశ్వరమ్మని మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించారు.

తాళ్లూరులో....

విశాలాంధ్ర - తాళ్లూరు : మంచి సమాజ ఏర్పాటులో మహిళలు కీలక భాగస్వాములని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పేర్కొన్నారు. తాళ్లూరు లో ని స్త్రీశక్తిభవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలుశనివారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పొదుపు మహిళలకు నిర్వహించిన వివిధరకాల పోటీల్లోని విజేత లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. తురకపాలెం బాలికలు నృత్యప్రదర్శన చేశారు.ఈసందర్భంగామాధవరం వివోఅధ్యక్షురాలు, మహిళ, గోరంట్ల అంజమ్మను ప్రత్యేకంగా సత్కరించారు. మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని మండల సమాఖ్యఅధ్యక్షురాలు ఎం.సుజాత, మాజీ అధ్యక్షురాలు జి. భాగ్యలక్ష్మి, అకౌంటెంట్ కుమార్, స్వీపర్ అంజమ్మలను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మండల టీడీపీ అధ్యక్షులు బి.ఓబుల్ రెడ్డి, ఎంఈవో జి.సుబ్బయ్య, సర్పంచ్ పీఎస్ శ్రీకాంత్ రెడ్డి , కరువది డీసీసీ ఉపాధ్యక్షులు శివనాగిరెడ్డి, టీడీపీ నేతలు శాగంకొండారెడ్డి, ఐ.శ్రీనివాసరె డ్డి, రాచకొండవెంకట్రా వు, యాదిక శ్రీనివాస రెడ్డి , జి. లక్ష్మినారాయణ, వెలుగు ఏపీఎం పి.దేవరాజ్, సీసీలు మోహన్ రావు , సుచింద్ర, వివోలు, వివోఏలు పాల్గొన్నారు.

సామాజిక,రాజకీయ,సమానత్వం కోసం పోరాటం

-ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంధ్య పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మహిళల ప్రజాస్వామ్య పోరాటాలకు మద్దతునిస్తూ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం సందర్భంగా రెండు ప్రగతిశీల మహిళా సంఘాల విలీన సభలో వివిధ వక్తలు పిలుపునివ్వడం జరిగింది. ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో ఎన్జీవో హోం నందు రెండు ప్రగతిశీల మహిళా సంఘాల విలీన సభ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాటం దినోత్సవం సందర్భంగా జరిగింది.ఇందులో పిఒడబ్ల్యు జాతీయ కన్వీనర్ కామ్రేడ్ సంధ్య మాట్లాడుతూ భారతదేశంలోనూ ప్రపంచవ్యాప్తంగా ను మహిళలు నేడు అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉన్నప్పటికీ మహిళల హోదా పురుషుల కంటే చాలా చాలా తక్కువగా ఉందని ఇది నానాటికి పెరిగిపోతున్నదని ఆమె ఆందోళన వ్యక్తం చేసింది. దానికి తోడు భారతదేశంలో 2014 నుండి మనువాదాన్ని ప్రోత్సహించే బిజెపి ప్రభుత్వం అత్యంత పురాతనమైన పితృస్వామ్యం,మహిళల హక్కుల మీద అన్ని రకాలుగా పితృస్వామ్య దాడి పెరిగింది. దళిత,మైనార్టీ, మహిళలు ఎక్కువగా దాడులకు గురవుతున్నారు. కులాంతర,మతాంతర వివాహాలు జరిగినప్పుడు హింసాత్మక దాడులు, పరువు పేరిట హత్యలు జరగడం సర్వసాధారణమైపోయింది. మహిళలు శక్తివంతంగా పోరాటాలు చేస్తున్నప్పటికీ వారి మీద లైంగిక హింస పెరుగుతూనే ఉంది. నిందితులు అధికారంలో ఉన్నప్పుడు ఈ పరిస్థితి మరింత స్పష్టం అవు తుంది. హత్రాసులోని దళిత బాలిక విషయంలోనూ, మణిపూర్‌లోని గిరిజన మహిళలు విషయంలోనూ, ఇటీవల బెంగాల్లోని పీజీ డాక్టర్ ఘటన ఈ స్థితి నిజమని రుజువు చేశాయి. ఇటీవల కాలంలో పెరిగి పోయింది. ఇలాంటి ఘటనలకు బాధితులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం వీటికి వత్తాసు పలకడం నీచమైనదని పి ఓ డబ్ల్యు జాతీయ కోఆర్డినేటర్ ఝాన్సీ, పిఒడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ రమాసుందరి సభను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు హాజరు కాగా , సభ ప్రారంభానికి ముందు మహిళా ప్రదర్శన ఎన్ జి వో హోమ్ నుండి కలక్టరేట్ మీదుగా జరిగింది. ఈ సభకు పిఒడబ్ల్యు అధ్యక్షులు కామ్రేడ్ విష్ణు , కామ్రేడ్ గంగాభవాని లు అధ్యక్షత వహించగా పిఒడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ బి పద్మ, ఎం లక్ష్మి సభను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. అరుణోదయ సాంస్కృతిక ప్రదర్శనలు, మహిళా కోలాటం సభికులను అమితంగా ఆకర్షించడం జరిగింది.

నాగుల్ మీరాకు ఎమ్మెల్సీ కేటాయించాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఎన్టీఆర్ జిల్లా ఎమ్మెల్సీ స్థానాన్ని నాగుల్ మీరాకు ఎమ్మెల్సీ కేటాయించాలని కనిగిరి నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి టీడీపీ అధిష్టానాన్ని కోరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1999లో నాగుల్‌మీరా ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారని ఆ తదనంతరం 2019లో తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ కష్ట కాలంలో పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేసారు. కృష్ణాజిల్లా ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించి అధిష్టానం మా దూదేకుల కులానికి ప్రాతినిధ్యం కల్పించినట్లు అవుతుందని ఆయన తెలి పారు. పదవుల కోసం కాకుండా పార్టీ ఎదుగుదలే లక్ష్యంగా పని చేసిన నాగుల్ మీరాకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వడం న్యాయమని ఆయన అన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం ఇడమకల్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల స్వాముల వారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ నాయకులు వారికి పూలమాల శాలువాలు వేసి మేళతాళాలతో ఆలయం వరకు ఘన స్వాగతం పలికారు. మొదటగా ఆలయంలో ప్రతిష్ఠించనున్న విగ్రహమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేస్‌లో ఎం.బి.ఎ విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఎం.బి.ఏ విద్యార్థులకు సెక్యూరిటీస్ మార్కెట్ యొక్క ప్రాథమిక అంశములపైన అవగాహన సదస్సును డాక్టర్ కే రాజేంద్ర ప్రసాద్ చేత నిర్వహించటం జరిగినది. ఈ అవగాహన సదస్సు కు ఎం.బి.ఎ. ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హాజరు అయినారు. ఈ సదస్సులో డాక్టర్ కె. రాజేంద్ర ప్రసాద్ విద్యార్థులకు సెక్యూరిటీ మార్కెట్ యొక్క ఉపయోగాలు మరియు మార్కెట్ నందు తెసుకోవలసిన జాగ్రతలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కే మూర్తి, కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ మరియు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు,ఎం బి ఏ విభాగాధిపతి డాక్టర్ టి.మేరీ జోన్స్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్ కె రాజేంద్ర ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ల

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయం సమీపన కొండమీద వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తిరుణాల ఆదివారం జరుగుతున్నట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు ఉదయం 7 గంటలకు స్వామివారికి అభిషేకము తదుపరి పూజా కార్యక్రమం జరుగును కావున భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా తెలియజేయడమైనదని తెలియజేశారు.

జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు లోని రవి ప్రియ మాల్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్,జనసేన పార్టీ నాయకులు, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ అధ్యక్షతన ఒంగోలు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు తో సమావేశం శనివారం నిర్వహించారు. ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు పోస్టర్ ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ 14న జరగబోయే ఆవిర్భావ సభను మనమందరం విజయవంతం చేయాలని,ఒంగోలు నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని, మన అధినేత పవన్ కళ్యాణ్ కి మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు.జిల్లా జనసేన నాయకులు రవి శంకర్ మాట్లాడుతు దేశం మొత్తం ఇప్పుడు పిఠాపురం వైపు చూస్తుందని, సభకు వెళ్లి వచ్చేదాకా అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు,ఈ సమావేశం లో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్ గారు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, రాయని రమేష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య,కృష్ణా పెన్నా రీజనల్ కోఆర్డినేటర్ బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, తస్నీరు ఉష, మూడో డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, 20వ డివిజన్ అధ్యక్షురాలు శీలం నాగేంద్ర కుమారి, ఎనిమిదో డివిజన్ అధ్యక్షురాలు అనిత,మరియు జనసేన సీనియర్ నాయకురాలు కోసూరి శిరీష,నక్క ప్రమీల, వై. అనూష తదితరులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో మేలుకో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బొమ్మరిల్లు విద్యార్థులు చెట్టు నృత్య ధ్వరూపకం కోలాటం ప్రదర్శించారు. హెచ్ సి ఎం సీఎం స్కూల్లో నుంచి జానపద కోలాట రూపా లు ప్రదర్శనలతో అలరించారు. . కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం మహిళా టీం 'సంకల్పం' అనే నాటికని ప్రదర్శించారు. రైతులు ఆత్మ హత్యలు నేపథ్యంలో సాగిన ఈ నాటిక ప్రకృతి వ్యవసాయం వైపు రైతులందరూ పాల్గొనాలని ఆత్మహత్యలు చేసుకోవద్దని రైతే రాజు అనే సంకల్పంతో సాగింది. ప్రేక్షకులు కళారూపాలు చూసి అద్భుతంగా ఉన్నాయన్నారు.ఈ కార్యక్ర మంలో పాల్గొన్న అతిథులకు ఆత్మీయ సన్మానాలు అన్ని చేయడం జరిగింది.కార్యక్రమంలో నందవరపు జాన్ సాహెబ్,వేముల సుజాత,పిన్నిక సావిత్రి రామచంద్రారెడ్డి, శ్రీదేవి పాల్గొని ప్రసంగించారు. కంకణాల నాగరాజు,కోటేశ్వరరావు ,వడ్డీ మొక్కల అంజయ్య ,బందెల ప్రసాద్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకట రమణారెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీస్సులతో రెండవ సారి దోర్నాల మండల కన్వీనర్‌గా గంటా వెంకట రమణారెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా దోర్నాల మండలం వైసీపీ నాయకులు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, మరియు ఎంపీపీ భర్త గుమ్మా పద్మజ యల్లేష్, యాదవ్, శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. అలాగే మండలంలోని సుందరయ్య కాలనీ, నాయ కులు, కార్యకర్తలు, ఘనంగా సన్మానించారు. సీనియర్ నాయకులు యక్కంటి మల్లారెడ్డి , మండల కోఆప్షన్ సభ్యులు వహాబ్ ఖాన్, యడవల్లి నాయకులు వెన్నా పాండు రంగారెడ్డి , ఒంటెరు రమణయ్య, కొత్తూరు వైసీపీ నాయకుడు డి కృష్ణారెడ్డి,నల్లోబోతుల వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ళ గ్రామానికి చెందిన వైయస్సార్‌సీపీ నాయకులు దిరిశాల ఎలమందరెడ్డి, రమాదేవి దంపతుల కుమారుడు వరుడు దిరిశాల విఠల్ రెడ్డి, వధువు రాజేశ్వరిలా వివాహ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరు లకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మానంద రెడ్డి, దిరిశాలరాజారెడ్డి, మాజీ రెవెన్యూ అధికారి చాగంరెడ్డి కొండారెడ్డి, సుంకర వీరారెడ్డి, గోపన బోయిన శ్రీనివాసరావు, వాకా రామిరెడ్డి, సుంకర భాస్కర రెడ్డి, సుంకర చిన్న బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శనగ పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

విశాలాంధ్ర - పర్చూరు : ప్రభుత్వం శనగ పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని సహాయ వ్యవసాయ సంచాల కులు నాగభైరు మోహనరావు శనివారం తెలిపారు. 2024-25 సంవత్సరం రబీ సీజన్‌లో పర్చూరు సబ్ డివిజన్‌లోని పర్చూరు మండలంలో 9,845 ఎకరాలు, ఇంకొల్లు మండల ంలో 9,202 ఎకరాలు, కారంచేడు మండలంలో 2,855 ఎక రాలు, యద్దనపూడి మండలంలో 4,858 ఎకరా లలో సబ్ డివిజన్‌లో మొత్తం 26,760 ఎకరాలలో వివిధ గ్రామాలలో శనగ పంట సాగు చేసినారని తెలిపారు. శనగ పంటకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్‌కు రూ.5,650 లుగా నిర్థారించారని ప్రస్తుతం ఓపెన్ మార్కెట్‌లో క్వింటా శనగలు రూ.5500-5600లు వరకు కొనుగోలు చేస్తున్నా రని తెలిపారు. శనగలను రైతులెవరూ మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముకోవలసిన అవసరం లేదని, ప్రభుత్వం వారి నుండి రైతుల దగ్గరి నుండి కొనుగోలు చేయమని ఉత్తర్వులు వచ్చి ఉన్నవని, కనుక ప్రభుత్వం వారు ఏర్పాటు చేయబడిన మార్కుఫెడ్ వారి ద్వారా ఏర్పాటు చేయబడిన సహకార సంఘ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయు టకు సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవ సాయ అధికారి రామకృష్ణ తెలిపి యున్నారన్నారు. వారి ఆదేశాలమేరకు సదరు గ్రామాల లోని శనగ రైతులు అందరూ కూడా వారి గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి, ఈక్రాప్ బుకింగ్ చేయి ంచుకున్న రైతుల పేర్లను సీఎం అప్ (కంప్ర హేన్సివ్ మానిటరింగ్ అఫ్)నందు శనగ పంటను అమ్మదలచిన రైతులు ముందస్తుగా రైతు సేవ కేంద్ర లో వారి పేర్లు నమోదు చేసుకోవాల్సినదిగా కోరుచున్నామని ఏడిఏ మోహన్‌రావు తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, శనగ పంట నమోదు చేయ బడిన విస్తీర్ణం ఆధారంగా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా, ప్రభుత్వం వారు ప్రకటించిన మద్దతు ధరకు శనగ మటన్ కొనుగోలు చేస్తారని ఆయన తెలిపారు.

లోకాదలత్‌లో 30 కేసుల పరిష్కారం

విశాలాంధ్ర - వేమూరు : ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో 2000 సంవత్సరం మే నెల నుంచి గత సంవత్స రం సెప్టెంబర్ నెల వరకు అపరిష్కరితంగా ఉన్న 30 కేసు లను శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో పరిష్కరించడం జరిగిందని ఎక్సైజ్ సీఐ ఏ.రవి కుమార్ తెలియజేశారు. కేసుల పరిష్కారం ద్వారా లక్ష 77,300 జరిమానా ద్వారా ప్రభుత్వానికి చెల్లించటం జరిగిందని ఆయన తెలియజేశారు.

పీ4 సర్వేకు ప్రజలు సహకరించాలి

- మండల ప్రత్యేక అధికారి ప్రణయ్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పేదరికం లేని సమాజం నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్ పేరు మీద సర్వే కార్యక్ర మాన్ని నిర్వహిస్తుందని మండల ప్రత్యేక అధికారి,నైపుణ్య అభి వృద్ధి అధికారి ప్రణయ్ అన్నారు. శనివారం రేపల్లె డివిజనల్ పంచాయతీ అధికారి కెజిఏ శ్రీనివాసన్‌తో కలిసి బిఫోర్ సర్వే నిర్వహించారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సర్వే కోసం ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను తయారు చేయడం జరిగిందన్నారు.దీని ద్వారా గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సర్వే ప్రారంభించి ఈనెల 18వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులను రూపకల్పన చేసేందుకు ఉపయోగపడు తుందన్నారు. ప్రస్తుతం పేద ప్రజలు అందుకుంటున్న ప్రభుత్వ పథకాలపై ఈ సర్వే ప్రభావం ఏమీ ఉండదని అలాంటి అపోహలకు తావివ్వ కుండా సర్వే కోసం వచ్చిన అధికారులకు ప్రజలు పూర్తిగా సహకరించాల న్నారు. డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సిబ్బంది సందర్శి ంచే ఇంటిపై విషయాలను స్పష్టంగా యాప్‌లో నమోదు చేయాలన్నారు.

పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారు

విశాలాంధ్ర - యద్దనపూడి : పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని యద్దనపూడి మండల సూపర్వైజర్ సిహెచ్ సుజాత అన్నారు.మండలంలోని పోలూరు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు కూడా విద్య, వైద్యం, వాణిజ్యం, వ్యాపారం, రాజకీయాలలో చాటుకుంటున్నారని తెలిపారు. సమాజంలో మహిళలు హింసకు గురి అవుతున్నారని,రక్షణగా చట్టాలు ఉన్నప్పటికీ వారి తల్లిదండ్రులలో మార్పు రానిచో ఉపయోగ ఉండదని తెలిపారు.పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని ఆమె తెలిపారు. సిహెచ్ జోష్న, జి.సౌభాగ్య లక్ష్మి, కే.సురేంద్ర దేవి, ఆయాలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

బిజెపి కార్యాలయంలో మహిళలకు సన్మానం

విశాలాంధ్ర - రేపల్లె : అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని భార తీయ జనతాపార్టీ పట్టణ కార్యాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుగ్గుల నీరజ,అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ 1908 సంవ త్సరం మార్చి 8వ తేదీన అమెరికా దేశంలో మహిళలు తమకు పురుషులతో సమానంగా ఉద్యోగాలలో అవకా శాలు, వేతనాలు కావాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసన ఉద్యమం చేపట్టారు అని, ఈ చారిత్రక నేపథ్యాన్ని పురస్కరించు కొనే ప్రతి సంవత్సరం యావత్ ప్రపంచం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుం టున్నాము అని చెప్పారు.సమాన అవకా శాలు, స్వేచ్ఛ అందితే మహిళలు పురుషుల కన్నా మిన్నగా అన్ని రంగాలలో రాణిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వాకా శివరామ ప్రసాద్, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మోర్ల కృష్ణ ప్రసాద్, మాజీ బిజెపి రేపల్లె పట్టణ అధ్యక్షుడు అన్నం సాయివరప్రసాద్, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వేమూరులో మహిళా దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - వేమూరు : అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వేమూ రులో ర్యాలీ నిర్వహిం చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా వేమూరు మెయిన్ రోడ్‌లో డ్వాక్రా మహిళలు,అంగన్వాడి కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సమాజంలో మహిళల పాత్ర గురించి వివరించారు.కార్యక్రమంలో డ్వాక్రా ఏపీఎం శోభన్,పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జనసేన కార్యాలయంలో మహిళలకు సన్మానం

విశాలాంధ్ర - రేపల్లె : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రేపల్లె జనసేనపార్టీ కార్యాలయంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా జనసేనపార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ మహిళలను సత్కరించారు. కష్టాలను భరిస్తూ స్వశక్తితో విలువలతో జీవనాన్ని సాగిస్తున్న మహిళలను,విద్యారంగంలో ఉంటూ,పేద విద్యార్థులకు పలు సేవలు అందిస్తున్న మహిళను,రాజకీయ రంగంలో ఉంటూ వార్డుల్లో ఉన్న పేద ప్రజలకు సేవలంది స్తున్న మహిళను, భర్తను కోల్పోయినా సరే,సమాజంలో గౌరవ ంగా జీవనాన్ని సాగిస్తున్న మహిళలను రేపల్లె జనసేనపార్టీ కార్యాలయంలో పట్టణ జనసేన నాయకులు గౌరవించి, సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దేవగిరి శంకర్,మలిశెట్టి సాయి, ఈపూరి సురేష్, వడ్డె వెంకటేశ్వరరావు, పరిశా రాజు, అంకిరెడ్డి ఉపేంద్ర, కొక్కిలిగడ్డ వంశీకృష్ణ, మునిపల్లె లక్ష్మణ్, బచ్చు సాయి, జనసేనపార్టీ లీగల్ సెల్, సీనియర్ నాయకులు మెండు సుబ్బారావు, సూరిబాబు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు సన్మానం

విశాలాంధ్ర - కొరిశపాడు : అంతర్జాతీయ మహిళా దినోత్స వం పురస్కరించు కొని శనివారం ఆర్‌ఎస్‌సిఏ స్టేడియంలో రావి నూతల మహిళా వాకర్స్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సేవలకు గుర్తింపుగా కొరిశ పాడు మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు అనుగ్రోలు కస్తూరి అధ్యక్షతన తెలుగు మహిళలు గ్రామంలో సామాజిక సేవతో నిరంతరం కృషి చేస్తున్న మహిళలను సత్కరించారు.

మానవజాతి మనుగడకు మహిళల పాత్ర ప్రాధాన్యం

విశాలాంధ్ర - పర్చూరు : ప్రపంచంలో మానవ జాతి మను గడకు మహి ళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని సీనియర్ సివిల్ జడ్జి కే.ప్రశాంతి తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో మహి ళలు తల్లిగా, భార్యగా, కూతు రుగా కొనసాగుతున్నారని, మహిళలు కూడా విద్య, వైద్యం, వాణిజ్యం, వ్యాపారం, రాజకీయ, అంతరిక్ష సేవ లో ప్రతి భను చాటుకుంటున్నారని తెలిపారు. సమా జంలో మహిళలు హింసకు గురి అవుతున్నారని, రక్షణగా చట్టాలు ఉన్నప్పటికీ వారి తల్లిదం డ్రులలో మార్పు రానిచో ఉపయోగం ఉండదని తెలిపారు. పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పి.శాంతి, న్యాయవాదులు ధనలక్ష్మి, రుక్సానా, ఏపీఎం రామకృష్ణ, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి

విశాలాంధ్ర - నిజాంపట్నం : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం నిజాంపట్నంలోని ఏజీకే పేట ప్రాథమిక పాఠశాలలో మండల ఎస్టీయూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి,ఎంఈఓలు ఆర్.శోభా చంద్, జీ.శేషు గోపాలం, జిల్లా ఎస్టీయూ శాఖ అధ్యక్షులు బి.శ్రీనివాసరావు, ముత్తుపల్లి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వనజాక్షి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్త్రీ లేనిదే సమాజంలో పరిపూర్ణత లేదన్నారు.మహిళలు ఒకవైపు కుటుంబం మరోవైపు ఉద్యోగ బాధ్యతలను కూడా సమర్ధవంతంగా నిర్వహిస్తున్నార న్నారు.అవకాశాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా మహిళలు రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీడీవో ను ఘనంగా సత్కరించారు. మహిళా ఉపాధ్యాయులకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మహిళా కన్వీనర్ తోటకూర పద్మావతి, మండల ఎస్టీయూ అధ్యక్ష,కార్యదర్శులు ఎం.తులసీ దాస్, సుబ్బ లింగం, సర్పంచ్ పోలేరమ్మ, చందు వెంకటేశ్వరరావు, సిహెచ్ నరసింహారావు, శివయ్య, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు పీ4 పునాది

విశాలాంధ్ర - యద్దనపూడి : స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్‌లోని పది సూత్రాల్లో మొదటి సూత్రమైన శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్,ప్రైవేట్,పీపుల్ పార్టనర్‌షిప్ (పి4) విధానానికి ఉగాది నుంచి శ్రీకారంచుట్టనున్నదని ఇన్చార్జి ఎంపీడీవో పిటివి కృష్ణ అన్నారు. యద్దలపూడి మండలంలో గ్రామపంచాయతీలను సందర్శించి సర్వేను పూర్తి స్థాయిలో ప్రారంభించే విధంగా సచివాలయ సిబ్బందికి సూచన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది ద్వారా ప్రత్యేక సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్వేకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందికి ఇప్పటికే మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇచ్చామన్నారు. కుటుంబ వివరాలు, సామాజిక ఆర్థిక స్థితిగతులకు సంబంధించి మొత్తం 27 ప్రశ్నల ద్వారా డేటాను సేకరించడం జరుగుతుందన్నారు. సర్వే ప్రగతిని డ్యాష్‌బోర్డు ద్వారా జిల్లా, రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. సమన్వయ శాఖల సమష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తిచేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నట్లు తెలిపారు.

జనసేనలో మహిళలకు ప్రత్యేక స్థానం

విశాలాంధ్ర - చీరాల : జనసేన పార్టీలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని ప్రభుత్వంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఇచ్చారని ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్,చీరాల ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మిలు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం జనసేన పార్టీ వీర మహిళ ఆధ్వర్యంలో పద్మావతి మహిళా మండలి లో కేకు కట్ చేసి మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలో వీర మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారని, మహిళ సాధికారతకు జనసేన పార్టీ కృషి చేస్తుందన్నారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్లో రక్త దానం నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో ఎం.వీరమ్మ, డి.అరుణ జ్యోతి, వంగపూడి భాగ్యలక్ష్మి, జి.శిల్ప, టి.కోటేశ్వరి, అన్నపూర్ణ, మహాలక్ష్మి, నాగలక్ష్మి, మామిడాల శ్రీనివాసరావు, లక్కాకుల నాగేశ్వరరావు, పాలవలస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - మార్టూరు : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కొలలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ సచివాలయంలో మహిళా సబ్బంది ని ఘనంగా సన్మానించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, రాజకీయ, ఉద్యోగ రంగాల్లో ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. సిబ్బంది శంకర్, తేజ, భవాని, అశ్వనీ, పద్మ, గాయత్రి, అవంతి, కారుణ్య తదితరులు పాల్గొన్నారు.

దర్శి కాలేశ్వరరావుకు నివాళులు

విశాలాంధ్ర-పామూరు : స్థానిక డివి టవర్స్ నివాసి టీడీపీ కుటుంబ సభ్యులు దర్శి కాళేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఈ విషయం తెలుసుకున్న మండల టిడిపి శ్రేణులు కాలేశ్వరరావు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలతో ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్ డివి మనోహర్, ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మాజీ ఎంపీటీసీ ఉప్పలపాటి హరిబాబు, డాక్టర్ గద్దె ఏడుకొండలు, మెంటా నరసింహారావు తదితరులు కాలేశ్వరరావు పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.

మహిళాభివృద్దె దేశాభివృద్ధి

విశాలాంధ్ర - చీరాల : మహిళాభివృద్దే దేశాభివృద్ధి అని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. శనివారం చీరాల ఎన్ఆర్ పిఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రౌండ్‌లో 7 గురు మునిసిపల్ శానిటరీ మహిళా కార్మికులను సన్మా నించి, నూతన వస్త్రాలను బహుకరించారు. ఇన్నర్ వీల్ క్లబ్ సేవలకు ఐదుగురు ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భ ంగా వాకర్స్ సభ్యులు మాట్లాడుతూ మహిళాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు.అనంతరం వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 203 గవర్నర్ పి శివరామప్రసాదు, సెక్రటరీ, మురళీకృష్ణ,వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ ప్రెసిడెంట్ చెలికాని సీతారామయ్య ఆధ్వర్యంలో ఇస్తర్ల సుభాషిణి నేతృత్వంలో చీరాల ఈవినింగ్ వాకర్స్ స్మార్ట్ క్లబ్ అనే కొత్త వాకర్స్ క్లబ్‌ని ప్రారంభించి,ఇద్దరు బాలికలకు రెండు సైకిళ్ళను అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ,చారగుళ్ళ గురుప్రసాద్,గ్రంధి నారాయణమూర్తి, రమేష్ బాబు, సురేష్, వీరాంజనేయులు, బదిరినాథ్, నాగేశ్వరరావు, రూప, భాను, వాకింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు బాలికలపై వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలి

- డిఆర్‌డిఎ మాణిక్యరావు

విశాలాంధ్ర - కొరిశపాడు : మహిళలపై దాడులు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మహిళా చట్టాల పరిరక్షణ కొరకై కృషి చేయాలని డి.ఆర్.డి.ఎ వెలుగు ఏపి ఎంఎస్ మాణిక్యారావు పేర్కొ న్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించు కుని శనివారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ మహిళ శిశు సంక్షేమ శాఖ బాపట్ల జిల్లా హెచ్ఐవి,ఎయిడ్స్ నిర్మలన సమీకృత వ్యూహం(దిశా) బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కొరిశపాడు మండల సమాఖ్య అధ్యక్షురాలు బి.రాజ్యం అధ్యక్షతన కొరిశపాడు డి.ఆర్,డి.ఎ ఆఫీస్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.మాట్లాడుతూ మహి ళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళలు అభివృద్ధి చెందిన నాడే సమాజం అభివృద్ధి చెందుతుందని మహిళల పట్ల బాలికల పట్ల వివక్షత చూపించకూడదని పేర్కొన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ డి.కోటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు విద్యా వ్యాపార ఆర్థిక రాజకీయ రంగాలలో రాణించాలని వారికి తగిన ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగినట్లయితే ఆ సమాజం ఉన్నత స్థాయికి వెళుతుందని ఆ కుటుంబం ఆర్థిక తారతమ్యాలు నిరుపేద తనం లేకుండా ముందుకు సాగుతుందని మహిళలపై రోజురోజుకి దాడులు పెరిగి పోతున్నాయన్నారు. వాటిని అరికట్టడంలో మనందరం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మహిళలు బాలికల కోసం ఏ చట్టాలు అయితే రూపొందిం చారో అవి వారికి చేరువే చేసే విధంగా వాటిపై వారికి అవగాహన కలిగించే విధంగా ఉండాలని మానవ అక్రమ రవాణా బాలల అక్రమ రవాణా నిర్మలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాలలపై లైంగిక దాడులు నిర్మూలన కొరకు కృషి చేయాలని హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపించ కూడదని ఎక్కడైతే మహిళలు గౌరవించబ డుతుందో అక్కడ సమాజం గౌరవించబడుతుంద న్నారు. ఆ కుటుంబం గురించి పడుతుందని నేటి మహిళలు అనేక రంగాల్లో పురుషులు కంటే అత్యధికంగా రాణిస్తున్నారన్నారు.కార్యక్రమంలో జెడ్ పిటిసి రమణమ్మ, హెల్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ డి.కోటేశ్వరరావు, కొరిశపాడు మండల వివోఏలు హెల్ప్ అవుట్ రిచ్ వర్కర్లు ఆర్ కృష్ణవేణి, ఏం.మల్లేశ్వరి, జే.రాధమ్మ పాల్గొన్నారు.

మహిళలే మహారాణులు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే ఆ కుటుంబం తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రేపల్లె నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గుళ్ళపల్లి లోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి నుండి మండల పరిధిలోని గ్రామాల వరకు ఉన్న మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఈవూరు కేశవతి మాట్లాడుతూ యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవత అన్న ఆర్యుక్తిని పురస్కరించుకొని అనాదిగా మహిళలను గౌరవించుకోవాలని చరిత్రలే చెబుతున్నాయన్నారు.ప్రస్తుత పరిస్థితులలో మగవారితో సమానంగా ఆడవారు అన్ని రంగాలలో దూసుకు వెళున్నారన్నారు. వ్యాపారంగంలోనూ, రాజకీయరగంలోనూ, సేవా రంగంలోనూ మహిళలు తమదైన ముద్ర వేస్తూ వారి ఉనికిని చాటుకుంటున్నారన్నారు. అక్కడక్కడ చిన్నచిన్న సమస్యలు తలెత్తుతున్నప్పటికీ చట్టాలు మహిళలకు కేటాయించిన హక్కుల ద్వారా వాటిని అధిగమించి సమాజంలో ముందుకు సాగుతున్నారన్నారు. అనంతరం మహిళలతో కలిసి గణేష్ దంపతులు కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు తమదైన ప్రసంగంతో ఆహుతులను అలరించారు. నియోజకవర్గ వైసిపి మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి మాట్లా డుతూ వైసీపీ పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ ఆడవారికి చిందేల చేశారన్నారు. ఆ ప్రభుత్వంలో మహిళలు ఆర్థిక స్వావలంబ నతో అన్ని రంగాలలోనూ ముందున్నారన్నారు.రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు.ఈ మండల పార్టీ అధ్యక్షుడు దిండి వెంకటరామిరెడ్డి, నగరం గ్రామ సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ,రాష్ట్ర అధికార ప్రతినిధి కర్రి వెంకటకృష్ణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - నిజాంపట్నం : భూమి ఉన్న ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.శారద తెలిపారు.శనివారం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో వ్యవసాయ శాఖ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.దీంతో రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను అందిస్తుందన్నారు.వెబ్ ల్యాండ్‌లో భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవ కేంద్రాల్లోని సిబ్బందిని ఆధార్,ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్, పట్టాదారు పాసుపుస్తకంతో సంప్రదించి రైతు విశిష్ట సంఖ్యను పొందవచ్చునని తెలిపారు.రైతు విశిష్ట సంఖ్య ద్వారా వ్యవసాయ సేవలు సులభతరం చేసి పారదర్శకంగా రైతులకు అందించేందుకు సహాయ పడుతుందని అన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం, వ్యవసాయ యాత్రాలు,పంట రుణాలపై వడ్డీ రాయితీ సూక్ష్మ సేద్యంపై రాయితీ విత్తనాలు, సూక్ష్మ పోషకాలు పంటల బీమా పొందడానికి తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా ఉండాలని ఆమె తెలిపారు.

మహిళలు త్యాగమూర్తులు

విశాలాంధ్ర - బాపట్ల : మహిళల త్యాగాలు నిరుపమానమైనవి,అవయవ దానం కోసం మహిళా దినోత్సవం రోజు మహిళలు ముందుకు రావడం శ్లాఘనీయం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ చెప్పారు.శనివారం రామకృష్ణాపురంలోని పిఎస్‌కె నర్సింగ్ కళాశాలలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అవయవదానం కోసం ముందుకు వచ్చిన మహిళలు పిఎస్‌కె విద్యాసంస్థల కార్యదర్శి పేర్లి సంపత్ కుమారి,మరుప్రోలువారిపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం అమిరిసెట్టి రమాదేవిలను ఆమె సత్కరించారు. సభకు బాపట్ల జిల్లా అవయవ దాతల సంఘం అధ్యక్షులు డాక్టర్ కే.సిద్ధార్థ అధ్యక్షత వహిస్తూ, అవయవ, శరీర దానం కోసం మరింత మంది మహిళలు ముందుకు రావా లని పిలుపు నిచ్చారు. ఫోరం ఫర్‌బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయి బాబు, పిఎస్‌కె విద్యాసంస్థల కరస్పాండెంట్ సునీల్ కుమార్, పాల్గొన్నారు.

సీఎంకు పీఎం జన్ మన్ పథకం అమలుపై బీజేపీ నాయకుల వినతిపత్రం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ముఖ్యం మంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర 20సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యం మంత్రి నారా చంద్రబాబు నాయుడుని యర్రగొండ పాలెం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి ఎనుముల నాగేశ్వరావు దోర్నాల మండలం బీజేపీ పార్టీ అధ్య క్షులు గండి వీరారెడ్డి కలిసి పీఎం జన్ మన్ పథకం అమలుపై వినతిపత్రం అందించటం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడుతున్న యర్రగొండపాలెం నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జ్ ఎనుముల నాగేశ్వరావు నియోజకవర్గం లోని అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా తరువాత రైతంగం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు సంతోషంగా ఉన్నారని దోర్నాల మండల ంలో చెంచు గుడాలలో రహదారులు అనేక సంవ త్సరం రాలు లేక పీఎం జన్ మన్ పథకంలో చెంచు గుడాలకు రహదారులు వేయటంలో ఫారెస్ట్ అధికారులు రోడ్లు వేయకుండా ఆటంక పరచటం జరుగుతుందని, ఈ విషయం ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లటం జరిగింది. ఆయన సాను కూలంగా స్పందించి త్వరలో సంబందించిన అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు శిరసన గండ్ల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కూకట్ల నాగేశ్వరావు కనిగిరి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి శెట్టి రమణయ్య, దోర్నాల మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు అల్లూరిరెడ్డి పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

- రోడ్డుపై నిల్వ ఉంటున్న మురుగునీరు
- దుర్వాసన, దోమలతో గ్రామీణుల ఇబ్బందులు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలపరిధిలోని పలు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మురుగుకాలువల్లో చెత్తాచెదారంతో పేరుకు పోవ డంతో... మురుగు నీరు ముందుకెళ్లలేక రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో రోడ్డంతా మురుగునీటితో నిండి దుర్వాసన వెదజల్లు తోందని గ్రామస్తులు వాపోతున్నారు. మండలంలోని పెద అలవల పాడులో కనిగిరి నుంచి మండల కేంద్రమైన పిసిపల్లికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన డ్రైనేజ్ అస్తవస్తంగా మారడంతో మురుగునీరు నిలిచి పోతోంది. దీంతో స్థానికులే కాకుండా ఆ రహదారిలో హైస్కూల్ కి వెళ్లే విద్యార్థిని విద్యా ర్థులు టీచర్లు వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. కాలువలు పూడిపోవడంతో మురుగునీరు రోడ్డంతా పారు తోంది. నిత్యం అదే రహదారిగుండా పీసీ పల్లి మండల కేంద్రానికి అధికారుల ప్రయాణిస్తున్నా పట్టించుకోకపోవడం పెద్ద సమస్యగా మారిందని విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. డ్రైనేజీల్లోన మురుగు నీరు ఎక్కడిక్కడ నిలిచిపోవడంతో దుర్వా సనతో పాటు దోమలు ఉత్పత్తితో రాత్రివేళల్లో ఇబ్బందులు పడు తున్నామని స్థానికులు పేర్కొంటు న్నారు. దోమల వల్ల విషజ్వరాల బారిన పడుతున్నామని, అయినా గ్రామ సర్పంచగానీ. అధికారు లుగానీ ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామ స్తులు ఆరోపిస్తు న్నారు. కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లించడం లేదని తెలుపుతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి డ్రైనేజీలను శుభ్రం చేయించి మురుగునీరు రోడ్డుమీదకు రాకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మహిళా పారిశుధ్య కార్మికులకు ఘన సత్కారం

విశాలాంధ్ర-కనిగిరి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో న్యాయవాది, కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది,కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య పరిరక్షణలో మహిళా కార్మికుల పాత్ర కీలకమని అన్నారు. ప్రతిరోజు నగరంలో చెత్తాచెదారాలను సేకరిస్తూ పరిశుభ్ర వాతావరణన్ని నెలకొల్పుతున్నారన్నారు. అట్టివారిని గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వారికి అభినందనలు తెలియజేశారు. పురపాలక సంఘం పరిధిలో పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న 40 మంది మహిళా కార్మికులను శాలువాలతో సత్కరి ంచి, పుష్పగుచ్చాలు అందజేసి గౌరవించడం జరిగింది. అనంతరం 8వ వార్డు కౌన్సిలర్ జాస్మిన్, నాగూర్ బీలను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మా నించడం జరిగింది. విజేత కాలేజీ అరుణోధర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ యం ప్రవీణ్ కుమార్,కరాటే మాస్టార్ రాజేష్, కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయిని సావిత్రికి అరుదైన గౌరవం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయిని కే.సావిత్రికి అరుదైన గౌరవం దక్కింది. జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ ఆమెను నారీ సమ్మాన్ అవార్డును ఇచ్చి సత్కరించింది. సామాజిక మార్పు కోసం కృషి చేయడం, మహిళలో నాయకత్వ లక్షణాలు పెంపొందిండం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్న నిర్వాహకులు ఆమెకు ఈ అవార్డు ఇచ్చి సత్కరించారు. నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో ఆయన అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రిని ఆమెను ప్రోత్సహించిన ఆమె భర్త శ్రీనివాసులను పలువురు అభినందించారు.

నేటి సమాజంలో మహిళల పాత్ర ఎనలేనిది

- నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి కమల్ షా

విశాలాంధ్ర-ఒంగోలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని ఒంగోలు నగరంలోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం మై భారత్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్ఎన్ గ్రూప్ చైర్ పర్సన్ రామలక్ష్మి, ఎన్వైకే జిల్లా యువజన అధికారి కమల్ సా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమల్ సా మాట్లాడుతూ మహిళ వంటింటికి మాత్రమే పరిమితం కాదని అంతరిక్షానికి సైతం మహిళ అడుగుపెట్టి తన సత్తాని నిరూపించిందని, అన్ని రంగాల్లో మహిళా సాధికారత ద్వారా దేశ అభివృద్ధిలో ఎనలేని కృషి మహిళల ద్వారా జరుగుతుందని గుర్తు చేశారు. అన్ని రంగాల్లో మహిళలు ముందు ఉన్నారని అన్నారు. అనంతరం ఎస్ఎస్ఎన్ గ్రూప్ చైర్ పర్సన్ రామలక్ష్మి కి దుశ్శాలువాతో సన్మానం చేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఎన్ వై కే ఎం టీ ఎస్ నాగరాజు కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

చదలవాడలో ప్రజాచైతన్య యాత్ర

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ఆసమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిపియం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర బృందం నాగులుప్పలపాడు మండలంలో ని చదలవాడలో ఎస్ సి ఎస్ టి కాలనీల్లో శనివారం రాత్రి పర్యటించారు ఈసందర్భంగా పలుసమస్యలు సిపియం బృందం దృష్టికి తీసుకువచ్చారు ప్రధానంగా ఎస్ టి కిలనీల్లో రోడ్లు డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని అదేవిధంగా త్రాగునీటి సమస్యతో పలుఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం ఒక బోరైన ఏర్పాటు చేయాలని తెలిపారు ఎస్ సి కాలనీ వాసులు భూసమస్యలు పరిష్కారం కాలేదని మాభూములు ఆన్ లైన్ లో ఎక్కలేదని దాంతో పాస్ పుస్తకాలు రాలేదని బృందం దృష్టికి తీసుకువచ్చారు ఉచిత విద్యుత్ కూడ మాకు వర్తించడం లేదని దాంతో విద్యుత్ భారంగా ఉందని తెలిపారు ఈకార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి షేక్ మాబు ,జిల్లా నాయకులు జె జయంతిబాబు, సిపియం మండలకార్యదర్శి టి శ్రీకాంత్ , యు వెంకటేశ్వర్లు చిరంజీవి నాగేశ్వరరావు దాసరి ఆంజనేయులు, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - కనిగిరి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు శనివారం రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ ఉమామహేశ్వరి అధ్యక్షత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల నుంచి సుమారు 150 మంది మహిళా కార్యకర్తలతో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థిక, సాంఘిక, సామాజిక, స్వావలంబన సాధించే దిశగా తమ యొక్క అడుగులు ఉండాలని మహిళలు అన్ని రంగాలలో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని సమాజానికి దశా దిశ నిర్దేశించే విధంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన పామూరు మండల ఎంఈఓ జి కరుణ కుమారి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహిళలు తమ హక్కులను సాధించుకొనుటకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ పాతపాడు బి ఇందిరా, నేరేడుపల్లి హెచ్ఎం అంజనీదేవి, కే పద్మావతి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి, కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పట్నం నరసింహం, ఏసుబాబు, రమేష్, టీవీ సుబ్బారెడ్డి, బి మాల్యాద్రి, ఎస్.కె జిలాని భాష, యం.బ్రహ్మయ్య నాలుగు మండలాల కార్యదర్శులు కోశాధికారులు యుటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

చీరాల మహిళలకు కేంద్ర ప్రభుత్వ అవార్డు

విశాలాంధ్ర - చీరాల : వ్యాపార రంగాల్లో ప్రతిభ ఘన పరిచిన మహిళలకు కేంద్ర ప్రభుత్వం మహిళ దినోత్సవం సందర్భంగా అవార్డులను ప్రధానం చేసింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గాలంకి మేరీకి వెస్టేజ్ కంపెనీకి సంబంధించిన వ్యాపార కార్యకలాపాలను తనదైన శైలిలో కొనసాగించి అధిక రాబడులు తెచ్చేందుకు కృషిచేసిన మేరీకి డైరెక్ట్ సెల్లింగ్ ట్రెనింగ్ స్కిల్ డెవలప్మెంట్ ఎక్స్ లెన్సీ అవార్డును కేంద్ర మంత్రి స్మృతీఇరాని చేతుల మీదుగా అందజేశారు. ప్రతి ఒక్కరూ వారి వారి రంగాల్లో కష్టపడితే అవార్డులు ప్రతి ఒక్కరిని వరిస్తాయని అవార్డు గ్రహీత మేరీ అన్నారు. ఆమె తోటి ఉద్యోగులు టీం మెంబెర్స్ ఆమెకు అభినందనలు తెలియజేశారు.

మహిళాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - చీరాల : మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి చెందేలా కృషి చేస్తుందన్నారు. మహిళల ఆర్థికభివృద్ధికి పొదుపు సంఘాల ద్వారా ప్రభుత్వం రుణాలు అందిస్తుందన్నారు. శక్తి యాప్ ప్రభుత్వం ఏర్పాటు చేసి మహిళాల అభివృద్ధికి అనుగుణంగా వివిధ రంగాలలో శిక్షణ ఇస్తుందని, నియోజకవర్గ అభివృద్ధికి అందరూ ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం 126 మెప్మా గ్రూప్ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.3.80 కోట్ల చెక్కు పంపిణీ చెక్కులను ఎమ్మెల్యే మాల కొండయ్య అందచేశారు. ప్రతిభ కనపరిచిన ఆర్పిలకు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ చైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత, మాలకొండయ్య ధర్మపత్ని బాల కొండమ్మ, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, సీఎంఎం కొండయ్య, కూటమి మహిళా నాయకురాలు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా : అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర - కనిగిరి : పట్టణంలోని 13వ వార్డు మున్సిపల్ కార్యాలయ వెనుక వీధిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డును మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ శనివారం పరిశీలించారు. సిసి రోడ్ల నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు నాణ్యతగా చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో 13వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం లేనిచోట్ల వాటిని గుర్తించి , నూతనంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మున్సిపాలిటీ ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

- జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర-బాపట్ల : అన్ని రంగాలలో మహిళలు ముందు ఉండలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. రేపల్లె ఎంసీఏ హాల్‌లో జిల్లా స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు వారి సమానత్వం, హక్కుల కోసం 1980 సంవత్సరం అమెరికాలోని న్యూయార్క్ పట్టణంలో తొలిసారి గళం విప్పి పోరాటం చేశారని తెలిపారు. వారి పోరాటాన్ని గుర్తించిన జర్మన్ ఉద్యమ మహిళా నాయకురాలు క్లారా జటిన్ 1910లో మహిళా దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించారని ఆయన తెలిపారు. ఐక్య రాజ్య సమితి ఆమోదం మేరకు 1975 మార్చి 8 నుండి మహిళా దినోత్సవం జరుపుకుంటున్నా మని తెలుపుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందడుగు వేయాలంటే మన కుటుంబంలో ఉన్నటు వంటి మహిళలను ముందుగా బలపరచాలన్నారు. మహిళల సాధికారత మరియు వారికి అవకాశాలను కల్పించడానికి కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకోవాల న్నారు. అందులో లింగ వివక్ష అనేది ఉండకూడద న్నారు. మహిళలు సమాజం వైపు అడుగు వేయడానికి సమానమైన విద్య,ఉద్యోగ అవకాశాలు కల్పించాల న్నారు. మహిళలకు పనిచేసే చోట, చదువుకునే చోట సమాజంలో పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలన్నారు. వారికి ఆరోగ్య పరిరక్షణ చేపట్టడం, మహిళలు సొంతంగా నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. మహిళలకు రాజకీయ, ఉద్యోగ, వ్యాపారాలలో సరైన అవకాశాలు కల్పించడంలో పూర్తిగా మహిళా సాధికారతగా భావించవచ్చు న్నారు. మహిళలను బలపరిస్తే కుటుంబం బలపడుతుందన్నారు. కుటుంబం బలపడితే సమాజం బలపడుతుం దని ఆయన తెలిపారు. ఆ విధంగా మొత్తం దేశం బలపడుతుందన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మనందరం కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలన్నారు. శనివారం రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున మార్కాపురంలోనిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో మహిళల కొరకు జరిగే అభివృద్ధి కార్యక్రమాల గురించి, వివిధ శాఖల ద్వారా అందించే ప్రభుత్వ పథకాల గురించి ఆయన వివరించారు.

మహిళల ఫిర్యాదులు స్వీకరించేందుకే మహిళా హెల్ప్ డెస్క్

- జిల్లా ఎస్పీ తుషార్ దూడి

విశాలాంధ్ర - బాపట్ల : మహిళల ఫిర్యాదులు స్వీకరించడానికి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంలోని మెడికల్,కల్చరల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. జిల్లా పోలీస్ శాఖ మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలలో ప్రతి సబ్ డివిజన్ నుండి ప్రథమ బహుమతి పొందిన 10 మంది విద్యార్థినిలకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలను అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ ముందుగా జిల్లాలోని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. సభావేదికపై మహిళలు తమ అనుభ వాలను స్ఫూర్తిదాయకంగా ఉపన్యసించార న్నారు. ఇదే నిజమైన మహిళా దినోత్సవమన్నారు. మహి ళలకు తగిన భద్రత రక్షణ కల్పిస్తే వారు ముందుకు సాగుతూ సమాజాన్ని ముందుకు నడిపిస్తారన్నారు. మహిళలకు అండగా ఉంటూ వారి సమస్యలను స్వేచ్ఛగా వ్యక్త పరిచేందుకు వీలుగా జిల్లాలోని 32 పోలీస్ స్టేషన్‌లలో మహిళా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. మహిళల భద్రత, సాధికారత, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ అంకిత భావంతో విధులు నిర్వహిస్తుందని పునరుద్ఘాటించారు. మహిళలకు సురక్షితమైన, సమ్మిళిత సమాజాన్ని పెంపొందించడంలో పోలీసు శాఖ యొక్క దృఢ సంకల్పానికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను అరికట్టేందుకు వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి తగిన భద్రతను పెంపొందించడానికి బాపట్ల జిల్లా అంతటా మొత్తం 135 మంది మహిళా పోలీసు సిబ్బందిని వ్యూహాత్మకంగా నియమించామన్నారు. జిల్లా అంతటా ఉన్న అన్ని మహిళా, బాలికల వసతి గృహాలలో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయించా మన్నారు. పోక్సో కేసులలో నిందితులకు కఠినమైన శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మహిళలు స్వచ్ఛందంగా వచ్చి వారి సమస్యలను పోలీస్ స్టేషన్‌కు వచ్చి స్వేచ్ఛగా తెల్పవచ్చునన్నారు. పోలీస్ యంత్రాంగం మీకోసం, మీకు సహాయం అందించే ందుకు 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు.

యువతను మోసం చేసిన చంద్రబాబు

- 12న వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో యువతపోరు
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నికలకు ముందు నోటికొచ్చిన హామిలన్నీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు. తొలుత ఈనెల 12న వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించే యువతపోరు పోస్టర్లను ఆవిష్కరించారు. మేరుగ నాగార్జున మాట్లాడుతూ పేద విద్యార్థులపై కక్షసాధింపు చర్యల్లో భాగంగా 5 త్రైమాసిక ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలను పెట్టింగ్ పెట్టి రాక్షసత్వం ప్రదర్శిస్తున్నారన్నారు. సర్కార్ నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థుల చదువులు మధ్యలో ఆగిపోతున్నా సర్కార్ చోద్యం చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడే కాదు గతంలో 2014-19 మధ్యకాలంలో కూడా పేద విద్యార్థులపై చంద్రబాబుది ఇదే తీరన్నారు. ఫీజు రియాంబర్స్ పథకాన్ని నాడు వైఎస్సార్ ప్రవేశ పెడితే ఆ పథకాన్ని మరో మూడు అడుగులు ముందుకు రాష్ట్రంలోని పేద పిల్లలకు మేలు చేసిన ఘనుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. విద్యారంగాన్ని, పేదల చదువులను నిర్లక్ష్యం చేస్తూ పేదల పొట్టపై కొడుతున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న సమయంలో విద్యాదీవెనకు రూ.12,609 కోట్లు ఖర్చుచేశార న్నారు. వీటితోపాటు వసతి దీవెనకు మోసం చేశారన్నారు. ఇచ్చిన హామిను అమలు చేయాలంటే బడ్జెట్లో రూ.7200 కోట్లు ఖర్చుచేయాల్సి కనీసం బడ్జెట్లో ప్రవేశపెట్టకపోవడం దారుణమన్నారు. పేదల ఆరోగ్యాన్ని మెరుగుపర్చాలనే సదుద్దేశంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక మెడికల్ కళాశాలను తీసుకువస్తే వాటిని ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. 2019లో రూ.8 వేల కోట్లతో ఏకకాలంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఘనత వైఎస్ జగన్‌కు దక్కింద న్నారు. ఇప్పటికే విజయ నగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, నంద్యాల వైద్య కళాశాలలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి 2023లోనే ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో 750 ఎంబీబీఎస్ సీట్లు కల్పించిన ఘనత జగన్‌దే అన్నారు. నాడు కూటమి పాలనలో పేద విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం విద్య, ట్యాబ్ల పంపిణీ, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, గోరు ముద్ద లాంటి పథకాలు దూరమయ్యాయన్నారు. కొత్త కళాశాలలు, వాటి ద్వారా పేద విద్యార్థులకు వచ్చే మెడికల్ సీట్లను అడ్డుకున్న ఘనత కూటమి సర్కార్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆశ్విని రెడ్డి, జిల్లా యువత విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య,రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఈదా శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు వాసు, మైనర్టీవిభాగం జిల్లా అధ్యక్షులు జపరున్నీసా, బీసీసెల్ జిల్లా అధ్యక్షులు గవిని శ్రీనివాస రావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గవినికృష్ణమూర్తి పాల్గొన్నారు.